ప్రజాశక్తి

శుక్రవారం 22 డిసెంబర్ 2023 5

శ్రీ సత్యసాయి



జాయింట్ కలెక్టర్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి అర్బన్ : శ్రీసత్యసాయి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. అంతకుమునుపు జాయింట్ కలెక్టర్ కలెక్టర్ అరుణ్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అభిషేక్‌కుమార్ గతంలో ఆదోని సబ్ కలెక్టర్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై శ్రీసత్యసాయి జిల్లాకు వచ్చారు. జాయింట్ కలెక్టర్‌కు కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణతో పాటు సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా పని చేస్తానని తెలిపారు.



హిందూపురంలో చెరువులో దిగి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు

◆ జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించిన అంగన్‌వాడీలు

◆ 10వ రోజు కొనసాగిన సమ్మె

వేడుకలు మీకు.. అవస్థలు మాకా..!?

'జన్మదినోత్సవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వేడుకలు చేస్తున్నారు.. కేక్‌లు కట్ చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. కాగా పది రోజులుగా మేము మా సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్నాం. రోడ్డుపైనే వంటా వార్పు చేసుకుంటూ అక్కడే భోజనాలు చేస్తున్నాం. కనీసం మా గురించి పట్టించుకునే వారు కరువయ్యారు.. ఓట్లు వేసి గెలిపించినందుకు వేడుకలు మీరు చేసుకంటూ మాకు అవస్థలు పెడుతున్నారు'.. అంటూ అంగన్‌వాడీలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 10వ రోజుకు చేరుకుంది. జిల్లాలోని అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ర్యాలీలు, వంటావార్పు, భిక్షాటన తదితర రూపాల్లో అంగన్‌వాడీలు ఆందోళనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి సమ్మెను విరమింపజేయాలని అంగన్‌వాడీలు కోరుతున్నారు.



సమ్మె పది రోజులకు చేరుకున్న సందర్భంగా మడకశిరలో 10 అంకె ఆకారంలో కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో అంగన్‌వాడీలు 10 అంకె ఆకారంలో కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. 'పుట్టిన రోజు వేడుకలు సరే మా సమస్యలను పరిష్కరించండి' అంటూ నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలు గొట్టే చర్యలను



పుట్టపర్తిలో ఒంటికాలిపై నిలబడి నిరసన

మాని సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై కక్ష సాధింపు చర్యలను వెంటనే మానుకోవాలన్నారు. సమ్మె విరమించకపోతే విధులకు గైర్హాజరైనట్లుగా భావించి కలెక్టర్ చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే మొండితనంతో వ్యవహరిస్తే డిసెంబర్ 25వ తేదీ నుంచి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాళ్ల అంజి, అంగన్‌వాడీ యూనియన్ పుట్టపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు సుజాత, కార్యదర్శి నాగమణి, కోశాధికారి మంజులతోపాటు మూడు మండలాల సెక్టర్ల లీడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



దశాబ్దంలో 7 ఏళ్లు కరువే..!

◆ శాశ్వత నివారణ చర్యలు శూన్యం

◆ ఎన్నికల సమయంలోనైనా చర్చకొచ్చేనా

ఏడేళ్లు కరువే..!

2013-14 సంవత్సరంలో 31 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. తరువాత 2014-15, 2015-16, 2016-17, 2017-18, 2018-19, తాజాగా 2023-24 ఏడు సంవత్సరాలు కరువులే నెలకొన్నాయి. మధ్యలో 2019-20, 2020-21, 2021-22 సంవత్సరాల్లో మాత్రమే వర్షాలు ఒక మోస్తారు పడటంతో కరువులు జిల్లాలో నెలకొనలేదు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నిత్యం కరువులకు నిలయమైన అనంతపురం జిల్లాలో ఈ దశాబ్దకాలంలోనూ అదే కొనసాగింది. గడిచిన మూడేళ్లు కొంత ఊరటనిచ్చినప్పటికీ మొత్తంగా చూసినప్పుడు ఎక్కువ సంవత్సరాలు వర్షాభావమే కొనసాగుతూ వస్తోంది. ఈ ఏడాది అదే పరిస్థితులు అనంతపురం జిల్లాలో నెలకొన్నాయి. 2013-14 నుంచి 2023-24 వరకు చూస్తే పది సంవత్సరాల కాలంలో ఏడు సంవత్సరాలు కరువులు నెలకొన్నాయి. మూడు సంవత్సరాలు మాత్రమే కరువు లేకుండా మంచి వర్షాలు పడ్డాయి. కొత్త జిల్లా ప్రకారం అనంతపురం జిల్లాలో మొత్తం 31 మండలాలుంటే అన్ని మండలాల్లోనే ఏటా కరువు పరిస్థితులే నెలకొన్నాయి. ఈ ఒక్క ఏడాది 28 మండలాల్లో కరువును ప్రభుత్వం నిర్ణయించింది

కరువు నివారణకు చర్యలేవి ?

తీవ్రమైన దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పాలకులు కరువు నివారణ చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. జిల్లాకు సాగునీటిని అందించే ప్రధాన ప్రాజెక్టులైన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, హంద్రీనీవా రెండింటి పరిస్థితి దయనీయంగానే మారింది. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ మరమ్మతులకు నోచుకోకపోవడంతో నీటిని జిల్లాకు తీసుకురావడంలో అనేక అవాంతరాలు ఏర్పడుతూనే ఉన్నాయి. ఆధునీకరణ పనులను వైసిపి ప్రభుత్వం వచ్చాక రద్దు చేసింది. మరో ఐదేళ్లు ఈ పనులు చేపట్టేందుకు వీల్లేదన్న షరతు పెట్టింది. దీంతో ఆధ్వాన్నంగా ఈ కాలువలు పూర్తి సామర్థ్యంతో నీటిని తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. హంద్రీనీవాను ఆరు వేల క్యూసెక్కులకు పెంచుతున్నట్టు వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకటించింది. ఈ మేరకు టెండర్లు ఆహ్వానించారు. కాని పనులు ప్రారంభమవలేదు. దీంతో ఈ కాలువలోనూ అరకొర నీటితోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఈ సమస్యలు ఎన్నికల సమయంపైనైనా చర్చకు వస్తాయా లేదా అన్న చర్చ నడుస్తోంది. జిల్లా సమగ్రాభివృద్ధి పేరుతో సిపిఎం ఇప్పటికే ఈ అంశాన్ని ప్రజల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ప్రధాన రాజకీయపార్టీలైన వైసిపి, టిపిడిలు దీనిపై స్పందించిన దాఖలాల్లేవన్న విమర్శ వ్యక్తమవుతోంది.

సమగ్రాభివృద్ధిపై చర్చకు రావాలి
వి.రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి

అనంతపురం వ్యవసాయాధారిత జిల్లా. నిత్యం కరువులకు నిలయమైన అనంతపురం జిల్లా అభివృద్ధి, వెనుకబాటుతనంపై ఈ ఎన్నికల సమయంలో చర్చకు రావాల్సిన అవసరముంది. ప్రస్తుతం ప్రధాన పార్టీలు దీనిపై కంటే ఇతర అంశాలపైనే ఎక్కువ చర్చ నడుస్తోంది. జిల్లా సమగ్రాభివృద్ధి అంశాన్ని అజెండాలోకి తీసుకొచ్చేందుకు సిపిఎం ప్రయత్నిస్తోంది. ఇప్పటికే చర్చా వేదికలతోపాటు, రాష్ట్ర స్థాయిలో సభను సైతం ఏర్పాటు చేశాం. వివిధ సందర్భాల్లో ఈ అంశాన్ని ప్రజల ముందు ఉంచే పనిని చేపడుతున్నాం.



పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్

రెగ్యులరైజ్ చేసేంత వరకూ పోరాటం

2వ రోజు ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమగ్ర శిక్షా అభియాన్ శాఖ అన్ని విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారం రెండవ రోజు కొనసాగింది. పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్ సంఘీభావంగా పాల్గొని మాట్లాడారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఉన్న పార్ట్‌టైం విధానాన్ని రద్దు చేసి, ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలోని మార్చి మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేయాలన్నారు. రూ.10లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ గ్రాట్యుటీ తదితర సమస్యలనూ పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వీరికి సమ్మెకు జనసేన నాయకులు అబ్దుల్, రాము, సిపిఐ నాయకులు, అంజి, వివిధ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న, ముకుంద, రవి, శ్రీనివాసరావు, స్రవంతి, వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విజ్ఞానం పెంచుకోవాలి

ప్రజాశక్తి - పెనుకొండ

పిల్లలు విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఇఒ చంద్రశేఖర్ పేర్కొన్నారు. జన విజ్ఞానం వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంటె టెస్ట్ ను పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్, జెవివి జోన్ కమిటీ గౌరవ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ బాషా , ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ , ఉపాధ్యాయులు ప్రభాకర్, రమణమూర్తి, శశిధర్, ఉమ, విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎంజెపి పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను గురువారం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 11 ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలలనుంచి 36 మంది విద్యార్థులు హాజరై ఈ పోటీలలో పాల్గొని రాత పరీక్షలు రాశారు. ఈ పరీక్షల్లో మొదటి ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఎంఇఒ జయభాస్కర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు హరి, రొద్దం మండల కన్వీనర్ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల లో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను జెవివి నాయకులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సురేష్ బాబు ,రమణ ,ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ లాజమ్, జెవివి మండల అధ్యక్షులు పవన్, హరిప్రసాద్ రెడ్డి శివశంకర్, గౌరీ శంకర్ రెడ్డి, సాయి లీల ,రమేష్, సాదిక్, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండలస్థాయి చెకుముకి పరీక్షను సోమందేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని ఏడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో స్థానిక క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించి జనవరి ఏడో తేదీ జిల్లా స్థాయిలో జరిగే పరీక్షకు ఎంపికయ్యారని జన విజ్ఞాన వేదిక జోనల్ అధ్యక్షులు నబీ తెలిపారు. విజేతలకు ఎంఇఒ ఆంజనేయులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ వలి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

కదిరి టౌన్ : జన విజ్ఞాన వేదిక కదిరి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనపర్చిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపుతామని జెవివి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్. చంద్రాయుడు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లియాఖాత్ అలీఖాన్, ఉపాధ్యాయులు రమేష్, గౌస్ ఖాన్, హరి ప్రసాద్ రెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిందూపురంలో ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం : విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప అన్నారు. గురువారం పట్టణంలోని అల్ హి లాల్ పాఠశాలలో మండల స్థాయి జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి డాక్టర్ ఇటి. రాంమూర్తి, పాఠశాల హెచ్ఎం అక్బర్ షరీఫ్, జెవివి నాయకులు రామకృష్ణ, ఉగ్రప్ప, నాగరాజు గుప్త, అబ్దుల్ హక్, నరసింహులు, నారాయణ స్వామి, మురళీ మోహన్, జ్యోతి, శిరీషా, హేమలత, నాగప్ప, మారుతీ, ఈశ్వరయ్య, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి బత్తలపల్లి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గరిశలపల్లి గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గరికలపల్లి, జలాలపురం, నెత్తివారంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ, తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఎపి ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన బత్తలపల్లి మండల యువకుడు

బత్తలపల్లి : బత్తలపల్లి మండలం మాల్యవంతం పంచాయతీలోని ఎంచెర్లోపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆలకుంట అఖిల్ కుమార్ ఎస్ఐగా ఎంపికయ్యారు. బుధవారం అర్ధరాత్రి ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ విడుదల చేసిన ఎస్ఐ ఉద్యోగ పరీక్ష ఫలితాలలో రాయలసీమ జోన్ పరిధిలో అఖిల్‌కుమార్ ఏడవ ర్యాంకు సాధించారు. మండలంలోని ఎం. చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మీనారాయణ,లక్ష్మీదేవి దంపతుల రెండవ కుమారుడు ఆలకుంట అఖిల్ కుమార్ ప్రస్తుతం పోలీస్ డిపార్ట్‌మెంట్ లోనే ఉద్యోగం నిర్వహిస్తూ ఎస్ఐ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ విజయం సాధించారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుండా చౌడయ్య తెలిపారు. దాతలు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సహకారంతో పాలకవర్గము, దేవాలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్చకులు, సిబ్బంది నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ జగ్గాబరిని, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కదిరిటౌన్: పట్టణంలోని ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 23 ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

'పది' మోడల్‌పేపర్లు ఆవిష్కరణ

మడకశిర : యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి 2023- 24 సంవత్సర మోడల్ పేపర్ల బుక్కులను ఎస్ఐ లోకేష్ గురువారం ఆవిష్కరించారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, మండల అధ్యక్షులు వి.ఎన్. మాలింగప్ప, ప్రధాన కార్యదర్శి వై.జోగప్ప, గుడిబండ మండల అధ్యక్షులు డి. నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి గిరియప్ప, మహంతేష్, సుదర్శన్, కదురన్న, నిజ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఈరేష్, నాగార్జున

ప్రజాశక్తి - మడకశిర



సత్యసాయి జిల్లా ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మడకశిరకు చెందిన ఈరేష్, కార్యదర్శిగా ధర్మవరానికి చెందిన నాగార్జునను ఎన్నుకున్నారు. వీరితో పాటు 11 మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారు.

వైసీపీలో ఓటమి భయం : పల్లె

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

యువగళం పాదయాత్ర ముగింపు సభకు భారీగా తరలివచ్చిన జనాన్ని చూసి వైసీపీలో ఓటమి భయం పట్టుకుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. టిడిపి జనసేన కలయికతో రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవటం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. యువగలం నవశకం సభలో పాల్గొన్న పుట్టపర్తి నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

మడకశిర : యువగళం పాదయాత్ర నవ శకానికి నాంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో వైసిపిలో వణుకు మొదలైందన్నారు. గురువారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బాలేపల్లి రాజుతో కలసి మర్యాదగాపూర్వకంగా కలిసినట్లు చెప్పారు.

ఉద్యోగుల సమ్మెకు ఉపాధ్యాయుల మద్దతు

ప్రజాశక్తి గోరంట్ల

విద్యా శాఖకు చెందిన ఎస్ఎస్ఎ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్‌ఉద్యోగులు ఈనెల 20 నుండి తలపెట్టిన సమ్మెకు మద్దతుగా గోరంట్ల మండల ఉపాధ్యాయులు తమ మద్దతు తెలిపారు. పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, నాగరాజు, దామోదర్ రెడ్డి, నీలం అశోక్, బాలకృష్ణ, రవీంద్ర, సూర్యనారాయణ రెడ్డి, సుధాకర్, మనోహర్ నాయక్, శివారెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

ప్రతి నెలా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలి : యుటిఎఫ్

పెనుకొండ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతినెలా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎం. సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే శంకర్ నారాయణకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని రకాల అరియర్స్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, నబీ, రమేష్, ఉపేంద్ర, ఉపేంద్ర, గంగాధర్, మారుతీ, శేషాద్రి అశ్వర్థ , లక్ష్మా నాయక్, నాగేంద్ర సుబ్బరాయుడు, రమేష్ రామాంజినేయులు, సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

హిందూపురం : ఆర్‌టిసిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం డిఎం కార్యాలయం ముందు ఆందోళన చేసి, వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు తులసిరాం, భాస్కర్, ట్రాన్స్‌పోర్టు యూనియన్ నాయకులు రామకృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేదాకా పోరాటం ఆగదు



పెనుకొండలో నిర్వహించిన ఆందోళనలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్

ప్రజాశక్తి -పెనుకొండ

పాదయాత్ర సమయంలో జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఇంతియాజ్ డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం 10వ రోజు నిర్వహించిన నిరవధిక సమ్మెలో భాగంగా భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సమస్యలు పరిష్కరించేంతవరకు అంగన్వాడీల పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి , తిప్పన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, బావమ్మ,, మాబున్నీసా, వరలక్ష్మి, సావిత్రమ్మ, పార్వతమ్మ, వెంకటరత్నం, శ్యామల గౌరీ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సిపిఐ నియోజకవర్గ ఇన్ఛార్జి పవిత్ర సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ పది రోజులుగా మహిళలు రోడ్డున పడి ధర్నా చేస్తుంటే కనీసం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఈసందర్భంగా అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉషారాణి, పద్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరాపురం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తల సమ్మె కొనసాగింది. ఈసందర్భంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. బహుజన సమైక్య వేదిక అధ్యక్షులు అడ్వకేట్ శివరామకృష్ణ తోటి నాయకులతో కలిసి అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు మహబూబ్ ఖాన్, యూనియన్ లీడర్లు నాగవేణి, అనసూయమ్మ, మంజుల, చంద్రకళ, నాగరత్నమ్మ, సారక్క తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ గురువారం అంగన్వాడీలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. పచ్చి గడ్డి తింటూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీరాములు, కుల్లాయప్ప, రంగమ్మ, మణిమాల, ఆశీర్వాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : అంగన్వాడీలు తమ 10 రోజు సమ్మె సందర్భంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మీనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి రామ తులసి, పద్మావతి, జయమ్మ, వనజ, సునీత, మాలిన, ఈశ్వరమ్మ, శారద, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : అంగన్వాడీలు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్ మాట్లాడుతూ అంగన్వాడీల గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమన్నారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాలయాపన చేయడం తగదని అన్నారు. అనంతరం అంగన్వాడీలు మానవహారం ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు వాసంతి, ప్రధాన కార్యదర్శి రజియా వసంత, రజిత, పుష్పలత, శివమ్మ, శ్రీదేవి, కృష్ణవేణి జయసుధ, లతా, సున్ని బేగం తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె కొనసాగింది. స్థానిక మూడు రోడ్ల కూడలి నందు మానవహారంగా ఏర్పడి తమ నిరసన వ్యక్తం చేశారు.

ముదిగుబ్బ : అంగన్వాడీలు జాతీయ రహదారి పై మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. వీరికి సిపిఎం, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న , సిఐటియు నాయకులు బాబు, వెంకటేష్ ,పోతలయ్య, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, చాంద్‌బాషా, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు

గోరంట్ల రూరల్ : అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించారు, నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలసముద్రం నరసింహులు, రాజారెడ్డి, లక్ష్మీనారాయణ,ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టీడీ బాబు, కళ్యాణ్ కుమార్, మదార్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల కేంద్రంలోని అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో పదవరోజు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. గురువారం స్థానిక పెద్దమ్మ గుడి ముందర కూర్చొని బిక్షాటన చేశారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్, వాల్మీకి సర్కిల్ తదితర ప్రదేశాలలో భిక్షాటన చేశారు. ఎన్టీఆర్ సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేశారు. సమ్మెకు స్థానిక సిఐటియు నాయకులు కొండా వెంకటేశులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మద్దతు తెలిపారు.

గుడిబండ : అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 10 వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహాదేవమ్మ, కోశాధికారి లక్ష్మీదేవి, మండలంలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి పదవ రోజుకు చేరుకుంది. ఈ మేరకు స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి ర్యాలీగా వెళ్లి కాలేజీ సర్కిల్లో మారహారం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మబున్నీసా, లక్ష్మీదేవి, శారద, సుజాత, సరోజ, రామలక్ష్మి, రైతు సంఘం జిల్లా నాయకులు సుబ్బిరెడ్డి, సిఐటియు నాయకులు జిఎల్. నరసింహులు, జగన్మోహన్, రామ్మోహన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : అంగన్వాడీలకు ఇచ్చిన హామిలను నెరవేర్చక పోతే వచ్చే ఎన్నికల్లో ఇదే నీటిలో ముంచుతామని అంగన్వాడీలు హెచ్చరించారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా 10వ రోజు గురువారం సిఐటియు నాయకులతో కలిసి అంగన్వాడీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొట్నూరు చెరువులో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు, జిల్లా నాయకులు సాంబశివ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య, నాయకులు శిరీషా, శైలజా, పద్మతో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాన్ని ఆపేదిలేదనిఅంగన్వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మానవహారాన్ని నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ధర్మవరం ప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రకళ, పోతక్క, అరుణ, అంగన్వాడీలు కృష్ణవేణి, భువనేశ్వరి, లలిత తదితరులు పాల్గొన్నారు.



మడకశిరలో గడ్డితింటూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు



తలుపులలో మానవహారం



సోమందేపల్లిలో ఆలయం వద్ద భిక్షాటన



కదిరిలో అంగన్వాడీల ఆందోళన



ధర్మవరంలో మానవహారం

చెరువులకు నీరు వదలండి

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం, పెనుగొండ, మడకశిర ప్రాంతాల్లోని అన్ని చెరువులను హంద్రీనీవా నీటితో నింపాలని జలసాధన సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామ్‌కుమార్, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం అనంతపురంలో చీఫ్ ఇంజనీర్‌ను కలిసి వినతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒపిడిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి జిసి ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్, జిల్లా కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి కృష్ణ, పట్టణ పేదల సంఘం వీరన్నరప్ప తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు వైసిపిలో మరోసారి విభేదాలు బట్టబయలు

వేర్వేరుగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని వైసిపి నాయకుల మధ్య మరో సారి వర్గ విభేదాలు బట్టబయలయ్యాయి. వైసిపి మాజీ మండల కన్వీనర్, ఎంపిటీసి జగన్ మోహన్ రెడ్డి, రాజారెడ్డి, జెడ్పీటీసీ మామ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జూనియర్ కాలేజీలో అన్నదానం చేశారు. మరో వైపు ఎంపిపి పురుషోత్తమరెడ్డి తన వర్గీయులతో కలసి వైసిపి మండల కార్యాలయంలో కేక్ చేసి పారిశుధ్య కార్మికులకు బట్టలు పంచిపెట్టారు. ఎవరికి వారే యమూనా తీరు అన్నచందగా ఈ వేడుకలు నిర్వహించారు. మండలంలో కొద్ది నెలల క్రితం ఇదే వైసిపి కార్యాలయంలో కలిసి పనిచేద్దాం అందరం ఒక్కటే అని చెప్పిన నాయకులు ఎమ్మెల్సీ ఇక్బాల్ వచ్చినప్పుడు వర్గాలుగా విడిపోయారు. ఇది మరింత పెరిగి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పోటాపోటీగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మరో వైపు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పర్యటనకు షెడ్యూలు ఖరారు అయింది. 26 నుండి మంత్రి మండలంలోని ప్రతి పంచాయతీ పర్యటించునున్న నేపథ్యంలో స్థానిక నాయకులు రెండు వర్గాలుగా ఉండటంతో ఆ పర్యటన విజయవంతం అవుతుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.



విజేత జట్టుతో నాయకులు

ఆర్‌కెపిఎల్ టి -10 టోర్నీ విజేత పెనుకొండ థండర్స్

ప్రజాశక్తి - సోమందేపల్లి

పెనుకొండ నియోజకవర్గ వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి నిర్వహిస్తున్న ఆర్కేపీఎల్ టీ -10 మెగా టోర్నమెంట్ గత నెల రోజులుగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం సోమందేపల్లి థలా ఏ లెవెన్స్, పెనుకొండ థండర్స్ జట్లు ఫైనల్ మ్యాచ్ ఆడాయి. ఈ పోటీలో పెనుకొండ థండర్స్ జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. విజేతకు వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, పెనుకొండ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, రొద్దం జెడ్పిటిసి అక్కులప్ప, పరిగి బాలాజీ గోరంట్ల గంపల రమణారెడ్డి, ఈదులబలాపురం నాగభూషణ్ రెడ్డి, వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, సర్పంచి గంగాదేవి నరసింహా మూర్తి, చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్ర సంజీవరెడ్డి, దిలీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సజ్జరెడ్డి, గుడిపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ధనాపురం విద్యార్థులు

ప్రజాశక్తి - పరిగి

ఈనెల 20న పుట్టపర్తి జిల్లాలోని కొత్తచెరువు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కౌసల్ 2023 సైన్స్ ప్రతిభ న్వేషణ పోటీలలో పరిగి మండలం ధనాపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గైడ్ ఉపాధ్యాయురాలు ఎన్ సుకన్య తెలిపారు. ఈ పోటీలకు జిల్లా స్థాయి నుండి పలు పాఠశాల నుండి విద్యార్థినులు పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు10వ తరగతి పిఎల్ స్వాతి, 9వ తరగతి మంజుల పర్యావరణ హిత జీవనశైలి, ఇస్రో ప్రస్థానం పై పోస్టర్ లను ప్రదర్శించి రాష్ట్రస్థాయి కౌసల్ 2023 పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థినులకు సత్య సాయి జిల్లా డీఈవో మీనాక్షి నగదు బహుమతిని, ప్రశంసాపత్రాన్ని అందజేశారన్నారు. తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన గైడ్ ఉపాధ్యాయురాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు అభినందించారు.



డీవో నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థి

మొదటి ప్రయత్నంలోనే ఎస్‌ఐగా అవకాశం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రానికి చెందిన చిగిచెర్ల గురు ప్రసాద్ నాగరత్నమ్మ దంపతుల కుమార్తె చిగిచెర్ల లహరి సబ్ ఇన్స్పెక్టర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించింది. 225 మార్కు సాధించి ఓపెన్ క్యాటగిరి థర్డ్ ఉమెన్‌గా ఉత్తీర్ణత సాధించడంతో మండల వాసులు, విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని పెడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్యాబులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె. రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు గోపాలరావు, చెన్నకృష్ణారెడ్డి, రామ్మూర్తి, వెంకటరాముడు, సురేశ్, మల్లికార్జున, విష్ణు, శ్రీనివాసులు, మధు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని ఆర్. మరువపల్లిలోనిమహాత్మ జ్యోతిరావు బాపులే పాఠశాలలో స్థానిక సర్పంచి రూప, ఎంఇఒ 2 జయభాస్కర్ చేతుల మీదుగా 8వ తరగతి చదువుతున్న 20మంది విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు.కస్తూరిబా గురుకుల పాఠశాల నందు 8వ తరగతి విద్యార్థులకు 10మందికి ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోపాల్, ఎస్ఒ నాగరత్నమ్మ తెలిపారు.

గాండ్లపెంట : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ఎంఇఒలు కృష్ణానాయక్, శ్రీనివాసులు చేతుల మీదుగా ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదాంబ, జయరాములు, చిన్నప్పయ్య, గంగాధర్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండలంలోని రామాపురం గ్రామ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ బండి సరస్వతి ,బండి వీరానారప్ప ట్యాబులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతికి చెందిన 85 మంది విద్యార్థినులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మిస్ రమాదేవి, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండల పరిధిలోని కేంకెర గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు జెఎసి కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శాంత కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

గాండ్లపెంట : మండల పరిధిలోని తుమ్మల బయలు పెద్ద తండా చెందిన రైతు బి. గోపాల్ నాయక్ (54) విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. ఎస్ఐ వెంకటనారాయణ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు గోపాల్ నాయక్ బోరుబావి కింద 3 ఎకరాల పొలంలో టమోటా సాగు చేశాడు. గురువారం కూలీలతో పనులు చేయిస్తున్నాడు. ఈసందర్భంగా కూలీలు తాగడానికి నీరు తీసుకురావటానికి బోరు మోటర్ వద్దకు వెళ్లి మోటర్ ఆన్‌చేసిన సమయంలో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో గోపాల్‌నాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం

ఓబుల దేవర చెరువు : కర్నాటక నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని గురువారం అరెస్ట్ చేసి ద్విచక్రవాహన్ని సీజ్ చేసినట్లు మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని బాబాసాపల్లి వద్ద అమడగూరు మండలం మహమ్మద్ బాద్ కు చెందిన హనుమంతు, నాగరాజు ఇరువురు ద్విచక్ర వాహనం లో కర్నాటక మద్యం తీసుకువస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి 480 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి ఇరువురిని రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ చెప్పారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మడకశిర : నియోజకవర్గంలోని అమరాపురం మండలం హలుకూరు గ్రామానికి చెందిన వెలుగు సిసి రాజేంద్రబాబు ఇటీవల మృతిచెందాడు. దీంతో వెలుగు ఉద్యోగులు తమ ఒక్కరోజు వేతనం రూ. 6,42,455లను ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ.కె.యన్.నరసయ్య చేతుల మీదుగా మృతుని కటుంబసభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు నాగరాజు, రామిరెడ్డి, రామమోహన్, ఏరియా కో ఆర్డినేటర్ ఎస్ఆర్.నాగరాజు, ఎల్‌సిసి లక్ష్మికాంత్ యూనియన్ అధ్యక్షులు పి.రామమోహన్, స్థానిక మండల సమాఖ్య సిబ్బంది తదివతరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు : ఎస్పీ

ముదిగుబ్బ : శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి స్థానిక పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ముదిగుబ్బ పోలీసుస్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ యతీంద్ర, ఎస్ఐ వంశీకృష్ణ, పోలీసులు పాల్గొన్నారు.

ఈవిఎం ప్రదర్శన వాహనాన్ని ప్రారంభించిన ఆర్డీవో

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద ఇవిఎంల ప్రదర్శన వాహనాన్ని ఆర్డీవో భాగ్యరేఖ గురువారం జెండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవిఎంఓటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఈ ప్రదర్శన ఉంటుందని చెప్పారు.

ఆదాయపు పన్నుల శాఖ కమిషనర్‌గా గుడిబండ వాసి

గుడిబండ : ఆదాయపుపన్నుల శాఖ కమిషనర్‌గా గుడిబండ మండలం తిమ్మాలాపురం గ్రామానికి చెందిన రఘువీర్ యాదవ్ ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రఘువీర్ యాదవ్ తెలిపారు. ఈయన గతంలో ముంబైలో ఆదాయపు పనుల శాఖలో జాయింట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తుండేవారు .ఈయనకు కేంద్ర ప్రభుత్వం ఆదాయశాఖ పన్నులశాఖా కమిషనర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కార్యదర్శి రమేష్ చంద్ర జో ఉత్తర్వులు జారీచేసినట్లు ఆయన తెలిపారు.

23న కేంద్రమంత్రి పర్యటన

హిందూపురం : ఈ నెల 23, 24 తేదీల్లో హిందూపురం నియోజక వర్గంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి దేవ్‌సిన్హా చౌహాన్ పర్యటిస్తున్నారని అన్ని శాఖ అధికారులు కలిసి ఈ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ శివారెడ్డి, డిఎల్‌పిఒ సూర్యనారాయణ రెడ్డి, ధర్మవరం డిఎల్‌పిఒ శివ కుమారి, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ నటరాజ్‌తో పాటు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

పాఠశాలకు తాళాలు

మడకశిర : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గ పరిధిలోని కొడిగేపల్లి పాఠశాల విద్యార్థులకు సెలవు తెచ్చించి. గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆ గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు తమ పాఠశాలకు తాళం వేసి మరో ప్రదేశంలో జరిగే సిఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.




పాఠశాల గేటుకు తాళం వేసిన దృశ్యం

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

హిందూపురం : యువ ఓటర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల నోడల్ అధికారి, సిరికల్చర్ ఎడి సురేష్ కుమార్, ఎంఇఒ గంగప్ప విద్యార్థులకు సూచించారు. గురువారం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో ఓటు హక్కుపై 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్స్ నారాయణ రెడ్డి, శివశంకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు



పరిగిలో నిర్వహించిన వైద్యశిబిరంలో ఎమ్మెల్యే



పెనుకొండలో రక్తదాన శిబిరం



కొత్తచెరువులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి- సోమందేపల్లి

మండల కేంద్రంలో వైసీపీ శ్రేణులు గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి, వైసిపి నాయకులు పందిపర్తి గజేంద్ర, మండలంలోనిసర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదే విధంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, స్థానిక పెనుకొండ నియోజకవర్గ నాయకులు రమాకాంత్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహామూర్తి, ఆధ్వర్యంలోని నియోజకవర్గ వైసీపీ నాయకులు పాల్గొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈదుల బలాపురం నాగభూషణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గంపల రమణారెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, దిలీప్ రెడ్డి, సంజీవరెడ్డి, పెద్ద ఎత్తున నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రొద్దం : మండల కేంద్రంలో పెనుకొండ పావగడ ప్రధాన రహదారిలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్.జగ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి రూప, ఎంపిపి చంద్రశేఖర్,స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య,పెనుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జెట్టి మారుతిరెడ్డి, నారాయణరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిర : స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎం తిప్పేస్వామి అధ్వర్యంలో పట్టణంలో వైఎస్సార్ సర్కిల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ కన్వీనర్ రామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తనయుడు జయరాజు, ఎంపీపీ కవిత సత్యనారాయణ, జెడ్పిటీసీ మూర్తిసరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ స్వారక్క నరసింహమూర్తి, ఎంపీపీ ఈరన్న, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, త్రిలోక్‌నాథ్, ఉదుగురు రాజప్ప, వీరకేతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : 1998 ఎంటీఎస్ ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గురువారం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో 1998 ఎంటీఎస్ యూనియన్ నాయకులు చంద్రాచారి, గుడిబండ సంజీవయ్య,ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నరసింహులు, నాగేంద్ర, కృష్ణప్ప, రఘురాం, మంజునాథ్, పీటర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమనిపుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి తెలిపారు, కొత్త చెరువులోనే నాలుగు రోడ్ల కోడలిలోనే వైయస్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, నాగరాజు, సోమశేఖర్ రెడ్డి, షాజహాన్, మండల ఉపాధ్యక్షులు గంగరాజు, సరళ, అత్తాపూర్ రహమాన్, సూరి, వెంకటరాముడు, భాస్కర తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నాలుగు రోడ్ల కూడలి లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద.కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, తనయుడు కొత్తకోట చక్రధర్ రెడ్డి, అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లోచర్ల రాజారెడ్డి, వైసీపీ నాయకులు సాలమ్మ గారి శివ, వడ్డే పాపన్న , తదితరులు పాల్గొన్నారు

పరిగి : మండల కేంద్రంలోని షాదీ మహల్ లో గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం సవేరా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షల క్యాంపు నిర్వహించారు. పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రభాకర్, నరసింహమూర్తి, లక్ష్మీదేవి, శివశంకర్, చంద్రశేఖర్ రెడ్డి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జి రవీంద్రారెడ్డి, నాయకులు పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు

బత్తలపల్లి : రాష్ట్రంలోని బీసీలకు అగ్రపీఠం వేసిన తొలి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘనత దక్కుతుందని జెడ్పిటీసీ కోటి సుధ, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి అన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలను బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబర్ కరీంసాబ్, నడిమింటి షావలి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని గరిశలపల్లి, జలాలపురం, నెత్తివారంపల్లి, యర్రాయపల్లి, అప్పరాచెరువుతో పాటు వివిద గ్రామాల్లో వైసిపి నాయకులు సిఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు.

తలుపుల : మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ డి కే బాబు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఫీ నాయక్, వైసిపి మండల కన్వీనర్ డాక్టర్ ఫయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సి.వి. నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుమల సేవ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

లేపాక్షి : మండలం కేంద్రంలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి జడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి , సర్పంచి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైసిపి పెనుకొండ నియోజకవర్గం నాయకురాలు సానే ఉమారాణి ఆధ్వర్యంలో పట్టణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 51మంది పార్టీ నాయకులు, యువత, అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, అక్కులప్ప, నల్లప రెడ్డి, కృష్ణా రెడ్డి, ధనుంజయ రెడ్డి, ముకుంద రెడ్డి, దాదు,లక్ష్మినారాయణ రెడ్డి, మావటూరు సర్పంచి నాగరాజు, ఎంపిటిసి శివయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండ : మండల కేంద్రంలో వైసిపి నాయకులు సిఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం స్థానిక వైసిపి కార్యాలయం ఎదురుగా వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపాల్ నాయక్, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, యువజన నాయకుడు సతీష్ రెడ్డి, పెడపల్లి కార్యాలయ కార్యదర్శి అశ్వర్థ నాయక్, డీలర్ రామచంద్ర, బాపుచినాయక్, పి ఆంజనేయులు నాయక్, మాజీ వైస్ సర్పంచి బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని సాని వారి పల్లి గ్రామంలో వైసిపి నాయకుడు శ్రీనాథ్ గౌడ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివారెడ్డి, కేశవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చెన్నకేశవులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పట్టణంలో బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మదరసాలోని పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ, పట్టణ మాజీ అధ్యక్షులు బావుహుద్దీన్, లింగాల లోకేశ్వర్ రెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివద్ధి పనులే వైసిపిని వచ్చే ఎన్నికలలో ప్రజలు గెలిపిస్తారని శాసనసభ్యులు దద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక సత్తెమ్మ గుడి సర్కిల్ లో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలో నాయకులు పోటా...పోటీగా నిర్వహించారు. ఎపి ఆగ్రోస్ చైర్మేన్ నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో కళాశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ దీపిక ఆద్వర్యంలో సద్భవన్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి బి బ్లాక్ కన్వీనర్ వాటర్ నరేష్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంధుల పాఠశాల విద్యార్థులకు స్వేట్టర్లు పంపిణీ చేశారు. వైసిపి మైనార్టీ నాయకులు కట్ల భాష ఆద్వర్యంలో వెయ్యిమంది అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. మాజీ సమన్వయ కర్త కొండురు వేణుగోపాల్ రెడ్డి ఆద్వర్యంలో పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వైసిపి నాయకురాలు మల్లిక బాను ఆద్వర్యంలో సేవా మందీరంలోని అంధుల పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మేన్లు బలరామిరెడ్డి, జబివుల్లా, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసిలు, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కదిరి టౌన్ : సిఎం పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని పదో వార్డ్ గాంధీ నగర్‌లో పేదలకు ఇళ్ల పట్టాలను పదవ వార్డ్ కౌన్సిలర్ దిలీశాదున్నిసా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బహువుద్దీన్ తదితరులు పాల్గొన్నారు .

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సిఎం జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర, ప్రసాద్, లక్ష్మీనారాయణ, సీనయ్య, ముత్యాలప్ప, ప్రసాద్, నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.



పుట్టపర్తిలో పెడబల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ముదిగుబ్బ మండలంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మడకశిరలో వైసిపి నాయకుల సంబరాలు



హిందూపురంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



గోరంట్లలో వైసిపి నాయకుల సంబరాలు



బత్తలపల్లి మండలంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు